క్లుప్తంగా

ప్రతిభకు పదును పెట్టాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెట్టి మంచి విజయాలను సాధించాలని కేబీఎన్ కళాశాల కార్యదర్శి టి. శ్రీనివాసు అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో నిర్వహించిన రిపబ్లిక్‌డే ఇన్విటేషన్ కార్డు డిజైన్ కాంపిటీషన్‌లో రెండో బహుమతి సాధించిన విద్యార్థి అమృత్ షలీమ్ జోష్ అభినందన కార్యక్రమం కళాశాల కమిటీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసు మాట్లాడుతూ జాతీయస్థాయి బహుమతి సాధించడం ద్వారా తమ విద్యార్థి జనవరిలో ఢిల్లీలో జరుగబోయే రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఆహ్వానం అందుకోవటం పట్ల హర్షం ప్రకటించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో రూ.10 వేల బహుమతి తమ విద్యార్థికి అందజేస్తారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి, హిందూహైస్కూల్స్ కమిటీ ఏవో డాక్టర్ వి. నారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

చీరల వేలం ద్వారా రూ. 1.02 లక్షల ఆదాయం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): చిట్టినగర్‌లో వేం చేసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దేవస్థానానికి రూ. 1.02 లక్షల ఆదాయం సమకూరింది. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన చీరల బహిరంగ వేలంలో రూ. 43,500, శనివారం రూ. 58,760 ఆదాయం లభించిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు లింగిపిల్లి అప్పారావు పేర్కొన్నారు. చీరల వేలం ప్రక్రియను దేవదాయ శాఖ రామానుజ కూటమి ఈవో వెంకటరెడ్డి పర్యవేక్షించగా, ఆలయ కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, శీరం వెంకట్రావు, పణుకు రమా, తొత్తడి భరత్‌కుమార్ మజ్జి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

విజయ డెయిరీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ది కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ)లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలప్రాజెక్టు పరిపాలనా భవనం ఎదుట నిర్వహించిన వేడుకలలో ఫాదర్ జేసుదాసు, సిస్టర్ కీర్తి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఫాదర్‌తో కలిసి చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎండీ కొల్లి ఈశ్వర బాబులు కేక్ కట్ చేసి ఉద్యోగులకు, సిబ్బందికి పంపిణీ చేశారు. పాడి రైతులకు, వినియోగదారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి చైర్మన్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జననం

విద్యతోపాటు క్రీడలూ అవసరమే



లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జాన్సన్ అన్నారు. నలంద విద్యానికేతన్ కేజీ చిన్నారులకు 27వ వార్షిక స్పోర్ట్స్ మీట్ శనివారం ఉత్సాహ పూరితమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి. జాన్సన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. క్రీడల ద్వారా ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఒత్తిడిలేని విద్యను అందించడమే లక్ష్యంగా క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు సృజనాత్మకతతో కూడిన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కేజీ ఇన్‌చార్జి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. గురించి ఫాదర్ జేసుదాసు వివరించారు.

ధ్యానంతో శారీరక, మానసిక ఆరోగ్యం

సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అశోక్



లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతిరోజూ వ్యాయామంతో పాటు, ధ్యానం చేయడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అశోక్‌కుమార్ అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో శనివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ పి. అశోక్‌కుమార్ మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనలో సమతుల్యత, స్పష్టత, మంచి ఆలోచన విధానాలను పెంచుకోవచ్చన్నారు. డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ ధ్యానం అనేది కేవలం మౌనంగా కూర్చోవడమే కాకుండా, మన ఆత్మీయ శాంతిని, మానసిక ప్రశాంతతను పొందేందుకు ఉపయోగపడే అత్యంత శక్తివంతమైన సాధనమన్నారు. ధ్యానం ఆరోగ్యవంతమైన జీవనశైలిని నిర్మించడంలో ఎంత ముఖ్యమైనదో వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సత్యకిషోర్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



భవానీపురం బ్యాంక్‌సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వెలంపల్లి శ్రీనివాసరావు



వృద్ధాశ్రమంలో అల్పాహారం అందిస్తున్న పోతిన మహేష్



పంజా సెంటర్లో కేక్ కట్ చేస్తున్న షేక్ ఆసిఫ్

జనహృదయ విజేతా వర్ధిల్లు

సంక్షేమ సారథికి 'పశ్చిమ' దీవెన

జననేతకు జన దీవెనలు వెల్లువెత్తాయి. ప్రజా సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకుడిని జిల్లా ప్రజలు మనసారా దీవించారు. తమ ప్రియ తమ నేత పుట్టిన రోజు మాకందరికీ పండుగే అన్నట్లుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఊరూవాడా సంబరంలా చేసుకున్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టి స్ఫూర్తిగా నిలిచారు.

- వాడవాడలా ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- పెద్ద ఎత్తున కేక్ కటింగ్‌లు
- స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల నిర్వహణ
- హాజరైన పీఏసీ సభ్యుడు వెలంపల్లి, షేక్ ఆసిఫ్, ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ భాగ్యలక్ష్మి



46వ డివిజన్‌లో పేదలకు అన్నదానం చేస్తున్న వెలంపల్లి, రుహుల్లా, మేయర్ భాగ్యలక్ష్మి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే రాష్ట్రంలో అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాస రావు అన్నారు. పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ రవి, పార్టీ డివిజన్ నేత వేల్పూరి నీలిమ ఆధ్వర్యంలో బ్రాహ్మణవీధిలోని స్థానిక రావి చెట్టు సెంటర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లాలు కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నేతలు గురుమహంతు మహేష్ పాల్గొన్నారు.

- కొత్తపేట 51వ డివిజన్ రాజాహైస్కూల్ వద్ద డివిజన్ నాయకుడు గురుమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వెలంపల్లి శ్రీనివాస రావు, మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా పేదలకు పండ్లు పంపిణీ చేశారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న గౌస్ మొహిద్దీన్



52వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా

46వ డివిజన్‌లో..

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): స్థానిక 46వ డివిజన్ పరిధిలోని లంబాడీపేట గాంధీబొమ్మ సెంటర్‌లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ పశ్చిమ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లాలు ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు రాయన నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు వెన్నం రజనీ కుమార్, మైనార్టీ నాయకులు ఆదిల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

35వ డివిజన్‌లో..

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): స్థానిక 35వ డివిజన్‌లో కార్పొరేటర్ బలసానీ మణిమ్మ కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొలిమెట్ల శరత్‌బాబు, సంగీత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం..

వించిపేట(విజయవాడపశ్చిమ): మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా ప్రజల



కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ బలసానీ మణిమ్మ

మన్ననలు పొందారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వైఎస్సార్ సీపీ 50వ డివిజన్ ఇన్‌చార్జి బంకా విజయ ఆధ్వర్యంలో గొల్లపాలెంగట్టు రోడ్డులో వెలంపల్లి శ్రీనివాసరావు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎంఎల్‌సీ రుహుల్లాతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు బంకా చాముండేశ్వరి, లోడగల సురేష్, రవూఫ్, బడితబోయిన రాము, తొల్లపల్లి విజయ్, మద్ది పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవానీలకు పండ్లు పంపిణీ..

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): స్థానిక 48వ డివిజన్‌లో వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి భవానీలకు పండ్లు పంపిణీ చేశారు. కేటీరోడ్డులోని బంగారయ్య కొట్టు వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు ఐతా కృష్ణకిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, కోళ్ల రజనీ, కొరికాని నాగు, గురువులు, దాసిన ఏసు, బాయన అమర్‌నాథ్ పాల్గొన్నారు.



భవానీలకు పండ్లు అందిస్తున్న వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భవానీపురంలోని 40వ డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ నందు కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

- 41వ డివిజన్ మసీదు వీధి నందు జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ ఇర్ఫాన్‌తో కలిసి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు.
- 43వ డివిజన్ ఊర్మిళ నగర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వెలంపల్లి శ్రీనివాస రావు పాల్గొన్నారు. కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.
- 42వ డివిజన్‌లో కార్పొరేటర్ చైతన్య రెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

వాడవాడలా సేవా కార్యక్రమాలు..

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం సితార జంక్షన్‌లో 44వ డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు పెద్ది సత్య సాయిబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ది రాజారావు, వల్లం రవి కుమార్, అంకాని నాగరాజు, శర్మ మాస్టారు, గద్దె రమేష్ బాబు, ఎస్‌కే కరీం, షఫీవుల్లా, బేగ్, బొండా నిరీష్, వరుపుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

- చిట్టినగర్ 47వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ గోదావరి గంగ – బాబు ఆధ్వర్యంలో మరుపిళ్ల చిట్టి పార్క్ వద్ద నిర్వహించిన వేడుకలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల రమణ హాజరయ్యారు. పేదలకు అన్నదానం చేశారు.

ఆదర్శవంతమైన పాలన..

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా అద్భుతమైన పరిపాలనను అందించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు షేక్ ఆసిఫ్ అన్నారు. ఆసిఫ్ యువ సేన ఆధ్వర్యంలో స్థానిక పంజా సెంటర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆసిఫ్ వేడుకలను ప్రారంభించారు. పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాస్కర్, వినోద్, రమేష్, పచ్చిగళ్ల రమేష్, దొడ్డ సురేష్, లోలుగు శేఖర్, భవానీ, రాజశ్రీ, ఆర్కే రెడ్డి, వెంకట్రావు, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.



గొల్లపాలెంగట్టు రోడ్డులో పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

గోదావరి బాబు, కామళ్ల జోజి, వరకాల జోషి, కె కాశేశ్వరరావు, నన్నం దుర్గదేవి, ఇ విజయలక్ష్మి, దిద్దుకూరి శివ పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం..

వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్ సీపీ నేత పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో భవానీపురంలోని శ్రీవెంకట సాయిశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉదయం అల్పాహారం, రాత్రికి భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎస్. రాము గుప్తా, జల్లి రమేష్, ఎం హనుమాన్, దుర్గారెడ్డి, గంగాధర్, పైలా పవన్, పిళ్లా రవి, మరుపిళ్ల చిన్నా



47వ డివిజన్‌లో అన్నదానం చేస్తున్న వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, గోదావరి గంగ-బాబు

రావు, తమ్మిన అరవింద్ పాల్గొన్నారు.

- ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో విద్యాధరపురం కబేళా సెంటర్‌లో గల ఆశీర్వాద్ ట్రస్ట్ భవన్‌లోని వృద్ధుల నడుమ జగన్ పుట్టిన రోజు కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు వడ్డాది సురేష్, షేక్ రసూల్, క్లెం ప్రేమ్ కుమార్, షేక్ హబీబ్, రమేష్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకురాలు కుసుమ పాల్గొన్నారు.
- విద్యాధరపురం 39వ డివిజన్ వైఎస్సార్ సీపీ టీమ్ ఆధ్వర్యంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకల్లో పశ్చిమ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.
- విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్‌లో 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు షేక్ హయాత్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకుడు ఎస్‌కే నజీర్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంతోషంగా పేదలు

వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్



కేక్ కట్ చేస్తున్న దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ రుహుల్లా, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో పేదలు, బడుగు బలహీన వర్గాలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. విజయవాడ పోలీసు కంట్రోల్ రూం వద్ద గల వైఎస్సార్ పార్క్‌లో వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి కేక్ కట్ చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుకున్నారని చెప్పారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా లేకపోతే కూటమి పాలనలో రాష్ట్రం ఏవిధంగా తయారైందో అంతా చూస్తున్నారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా లేకపోతే ఏ ఒక్క సంక్షేమ పథకం లేదని పేద ప్రజలంతా బాధపడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ అని కూటమి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్‌చార్జీల భారం మోపిందని దుయ్యబట్టారు. ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీల భారం వేయబోతుందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణలోనూ, ధర విషయంలో అనేక రకాలుగా కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేద కుటుంబం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఎప్పుడు వస్తారా? అని ఎదురుచూస్తోందన్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వు కారణమైన వైఎస్ జగన్ పాలన రాష్ట్రంలో తిరిగి వస్తుందన్నారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్ జగన్ ఐదేళ్ల పాటు ప్రజలకు తాను తోడున్నానని పాలన సాగించారన్నారు. వైఎస్ జగన్‌ను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ తమ పెద్ద కొడుకుగా భావించారన్నారు. కూటమి ప్రభుత్వ ఆర్నెల్ల పాలన చూశాకా.. ఈ ప్రభుత్వాన్ని ఎందుకు ఎన్నుకున్నామా? అని బాధపడుతున్నారన్నారు. సంపద సృష్టి అంటే పేద ప్రజల రక్తం పీల్చడమే అన్నట్లు కూటమి ప్రభుత్వ తీరు ఉందని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలో సంస్కరణలు తెచ్చారన్నారు. పేదలను ఏ విధంగా ఆదుకోవచ్చో చేసి చూపించారన్నారు. ఈ ఆర్నెల్ల కూటమి పాలనలో విధ్వంసకర పాలన సాగుతోందన్నారు. డెప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ మాట్లాడుతూ జగన్ పేరుతో చెబితే సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, పీఏసీ సభ్యులు షేక్ ఆసిఫ్ , వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



వైద్య శిబిరం వద్ద సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకుంటున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పటమట(విజయవాడతూర్పు): భవానీ దీక్ష విరమణల కోసం వచ్చే భక్తులకు ఎటువంటి లోపం లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర పర్యటనలో భాగంగా వినాయకుడి గుడి, సీతమ్మ పాదాలు, దుర్గా ఘాట్, కృష్ణవేణి ఘాట్, ప్రాంతాలలో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భవానీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 35 ప్రదేశాలలో తాగునీటి పాయింట్లు, 8 ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్లు, 6 ప్రదేశాలలో క్లోక్ రూమ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా 1400 పారిశుద్ధ్య కార్మికులను 38 ప్రదేశాలలో కేటాయించి 24 గంటలు విధుల్లో ఉండేలా చూస్తున్నామన్నారు. భవానీలు ఘాట్లలో వదిలే వస్త్రాలను కన్వేయర్ బెల్ట్ ద్వారా ఎప్పటికప్పుడు తీసేయాలని, దాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ ఇంజినీర్ ఆర్. శ్రీనాథ్, ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటెండెంటింగ్ ఇంజినీర్ వర్క్స్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

45 మందికి ఉద్యోగాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నలంద డిగ్రీ కళాశాలలో శనివారం ఇంటిగ్రేటెడ్ ఎంటర్‌ప్రైజెస్ వారు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 110 మంది విద్యార్థులు హాజరు కాగా, 45 మంది ఉద్యోగార్హత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ ఎంటర్ ప్రైజెస్ హెచ్‌ఆర్ మేనేజర్‌లు వరదరాజన్, ఎస్ కృష్ణన్‌లు మాట్లాడుతూ సేల్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. డీమాంట్ అకౌంట్, పాన్ కార్డుతో పాటు, విద్యార్థులకు ఏఐఎస్ఎం సర్టిఫికెట్ ఉంటే ఎంతో ఉపయోగపడతాయన్నారు.

నేర చరిత్ర లేని నగరమే మా లక్ష్యం: సీపీ



పటమట(విజయవాడతూర్పు): నేర చరిత్ర లేని నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కమిషనరేట్ ముందుకు అడుగులు వేస్తోందని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్ డబ్ల్యూఎస్) పురస్కారాన్ని అందుకున్న ఏపీఐఐసీ కాలనీ అధ్యక్షుడు పాతూరి సాంబశివరావు ఆత్మీయ సత్కార సభ శనివారం కాలనీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల అదుపునకు నగరంలోని కాలనీ సంఘాల తోడ్పాటు ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం పాతూరి సాంబశివరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఫ్రైడాయ్ వారి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ 11వ జాతీయ సమావేశంలో ఈ కాలానికి 30 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా అనేక సేవలు చేసినందుకు ఈ పురస్కారం అందిందని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గణితంపై పట్టు సాధించాలి



విజేతలతో టీవీ సాంబశివరావు తదితరులు

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని ఓరియంట్ పాఠశాల విశ్రాంత గణితాచార్యులు టీవీ సాంబశివరావు అన్నారు. పాతబస్తీలోని కూరపాటి చంద్రశేఖరరావు పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గణిత వారోత్సవాలుగా ఈ నెల 16 నుంచి 21 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ రోజుకొక ఈవెంట్ చొప్పున టేబుల్స్ డే, ఫార్ములే డే, షేప్స్ డే, మాథమెటీయన్స్ డే, కేలిక్యులేషన్స్ డే, మాథ్స్ క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన ముగింపు సభకు టీవీ సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ గానుగుల యుగంధరాచార్య, కార్యదర్శి చంద్రశేఖరరావు, ఉపాధ్యాయినులు శైలజ, సుమిత్ర పాల్గొన్నారు.